క్లుప్తంగా

అన్నదాతలకు బాసటగా ప్రభుత్వం

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని మార్కెట్ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ అన్నారు. ఆదివారం చిన్నమడూరులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కేంద్రంలో ధాన్యం కొనుగోలు ముగియడంతో రైతులు, నిర్వాహకులు సంబురాలు చేసుకున్నారు. ఈ కేంద్రంలో 232 మంది రైతుల నుంచి 9,423 క్వింటా ధాన్యం కొనుగోలు చేసి 95 శాతం వారి ఖాతాల్లో డబ్బులు జమచేశారన్నారు.

గ్రామ దేవతల ఆరాధనతో శాంతి సమాజం



దేవరుప్పుల: ఆయా సామాజిక వర్గాలు కొలిచే గ్రామ దేవతల ఆరాధనతో శాంతి సమాజం తయారవుతుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. ఆదివారం కడవెండిలో కుర్మ సామాజికవర్గ ఆరాధ్య దైవమైన గంగాదేవి ఆలయ ఉత్సవాలకు ఆమె హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దగొల్ల సుడిగెల యాదయ్య, సారిగొల్లి తోటకూరి మల్లయ్య, సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, సర్పంచ్ బెల్లీనాలీనారెడ్డి, ఉపసర్పంచ్ నగేష్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్, మాజీ సర్పంచ్ హన్మంతు పాల్గొన్నారు.

పరామర్శ



జనగామ రూరల్: మండలంలోని ఎల్లంల సర్పంచ్ సుజాత అనారోగ్యానికి గురికాగా ఆదివారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పరామర్శించారు. ఎంపీపీ మేకల కళింగ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దిలింగం, నాయకులు ఉన్నారు.

మాదిగల పోరాటాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి

బచ్చన్నపేట: మాదిగల పోరాటంలో దాగి ఉన్న ధర్మాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ అల్వాల నర్సింగారావు అన్నారు. ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన మహా సభకు మండల కేంద్రం నుంచి తరలుతున్న నాయకుల వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ గిద్దెల రమేష్, జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

రఘునాథపల్లి: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం వాగులో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రఘుపతి ఆదివారం తెలిపారు. కంచనపల్లి రోడ్డులోని రైస్ మిల్ వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేశామన్నారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న అన్నదమ్ములైన గండికోట రాకేష్, గండికోట సాంబ శివుడులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని ఎస్సై హెచ్చరించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

చిల్పూరు: చిన్నపెండ్యాలకు చెందిన వేలిశాల యాకయ్య (38) ఈనెల 2న డాబా పైనుంచి పడి తీవ్రగాయాలై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాకయ్య, అతని భార్య మాధురి, కుమారుడు నితీష్ శుక్రవారం రాత్రి వారి ఇంటి డాబాపై నిద్రించారు. అర్ధరాత్రి యాకయ్య మూత్ర విసర్జన కోసం మెట్లు అనుకుని దిగబోయి డాబా పైనుంచి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తమ్ముడు వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

దేవరుప్పుల: జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని చౌరస్తాలో రంబోజీగూడేనికి చెందిన మల్కాపురం యాదగిరి తన వాహనంతో యూటర్న్ అవుతుండగా జనగామ వైపు నుంచి మామిడికాయల లోడుతో కూడిన బోలోరో వాహనం వచ్చి ఢీకొనడమే గాక శ్రీరామ దుస్తుల దుకాణ వద్ద పార్కింగ్ చేసిన వాహనాలపై దూసుకెళ్లింది. కాగా, పుట్‌పాత్‌పై ఉన్న సూర్యాపేట జిల్లా తిర్మలగిరి మండలం తొండకు చెందిన ఎల్లంల అయిలేనుకు తీవ్రగాలయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో జనగామకు తరలించారు. ఈ విషయమైన కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమేష్‌నాయక్ తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత



నర్మెట: మాట్లాడుతున్న సీఐ నాగబాబు



రఘునాథపల్లిలో.. సీఐ సంతోష్



చిల్పూరులో.. తహసీల్దార్ విమల



లింగాలఘణపురంలో.. ఎస్సై ప్రవీణ్

● ఘనంగా పోలీస్ సురక్షా దినోత్సవం

నర్మెట: శాంతిభద్రతల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సీఐ పాటి నాగబాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని పలుగ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సై గైకాడి అనిల్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట ఏర్పాటు అనంతరం శాఖలో పలు సంస్కరణల ఫలితంగా ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. పోలీసు సిబ్బంది హెచ్‌సీ హిదాయత్ అలీ ఖాన్, రమేష్, ధనుంజయ్, ప్రవీణ్, సృజన్, వినోద్ పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం తెలంగాణ పోలీస్

రఘునాథపల్లి: తెలంగాణ వస్తే రాష్ట్రంలో నక్సలిజం, నేరాలు, ఘోరాలు పెరుగుతాయని నాడు అసత్య ప్రచారం చేశారని.. రాష్ట్రం వచ్చాక ఇక్కడి పోలీస్‌వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని జనగామ రూరల్ సీఐ ఆర్. సంతోష్ అన్నారు. రఘునాథపల్లి, కంచనపల్లిలో ఎస్సై రఘుపతి అధ్యక్షతన జరిగిన పోలీస్ సురక్షాదివస్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. జెడ్పీటీసీ బొల్లం మణికంఠ, సర్పంచ్‌లు పోకల శివకుమార్, విజయనాగేశ్వర్, ఉప సర్పంచ్ యాదరాములు పాల్గొన్నారు.



బచ్చన్నపేట: ర్యాలీలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్సై నవీన్‌కుమార్, గ్రామస్తులు



దేవరుప్పులలో..

చిల్పూరులో..

చిల్పూరు: మండలంలో ఆదివారం చిల్పూరు పోలీస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్షా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నపెండ్యాలలో ఎస్సై వినయ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ విమల మాట్లాడారు. ఏఎస్సై జయకుమార్, యాదిరెడ్డి, జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: పోలీసులు ప్రజల పక్షాన నిలుస్తూ వారికి ఎలాంటి ఆపదలు వచ్చినా ముందంజంలో ఉండి వారి క్షేమాన్ని కోరేవారే పోలీసులు అని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో సురక్షాదివస్‌ను పురస్కరించుకొని పలు చట్టాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. కానిస్టేబుళ్లు రాజు, అనిల్‌కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్, దీపక్, జలాలుద్దీన్ పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో సురక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. నెల్లుట్లలో నిర్వహించిన సురక్షా దినోత్సవంలో ఎంపీపీ జయశ్రీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సర్పంచ్ స్వరూపరాణి, ఎస్సై ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్‌ల అధ్యక్షతన సురక్ష దినోత్సవాన్ని నిర్వహించారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్‌పహాడ్, కామారెడ్డిగూడెం తదితర గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవాన్ని నిర్వహించి శాఖపరంగా చేపట్టిన ప్రజాసంక్షేమ భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. ఎస్సై రమేష్‌నాయక్, ఎంపీఓ సురేష్‌కుమార్, సర్పంచ్‌లు మధు, అంజమ్మ, ఎస్సై సదానందం, సిబ్బంది యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన దివ్యాంగులు

లింగాలఘణపురం: దివ్యాంగుల న్యాయమైన హక్కుల పరిష్కారం కోసం వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన మహాధర్నాకు మండలంలోని దివ్యాంగులు తరలివెళ్లారు. వీహెచ్‌పీఎస్ నాయకులు యాదగిరి, నరేందర్‌రెడ్డి, నరేశ్ ఉన్నారు.

ఆర్థిక సాయం



తరిగొప్పుల: మండలకేంద్రంతో పాటు మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన కవి జంగ వీరయ్య, బాషబోయిన ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్, కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ఆదివారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులకు కిరణ్‌కుమార్‌గౌడ్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. సంపత్‌రెడ్డి, సాంబరాజు, యాదగిరి, కృష్ణ, కుమారస్వామి ఉన్నారు.

'రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించండి'

దేవరుప్పుల : వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రెండు నెలలు పూర్తయినా నేటివరకూ నష్టపరిహారం చెల్లించకపోవడం శోచనీయమని, ఇలాంటి రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీమాన్, కోటేశ్వర్, సోమన్న, రామారావు ఉన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న నర్సింహులు

లింగాలఘణపురం: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కడియం యువసేన మండల అధ్యక్షుడు నర్సింహులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో కడియం యువసేన ఆధ్వర్యంలో సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడారు. ప్రతి గ్రామానికి ఐదుగురి చొప్పున సోషల్ మీడియా ప్రతినిధులను నియమించడం జరుగుతుందన్నారు. వీరంతా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంలో ప్రతినిత్యం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడూ ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు స్వరూపరాణి, స్రవంతి, యాదమ్మ, పెండ్లి దేవేంద్ర, ఎంపీటీసీలు కృష్ణవేణి, క్లాం పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజయ్‌భాస్కర్, నాయకులు దుంబాల భాస్కర్‌రెడ్డి, వంగ నాగరాజు, ఎడ్ల రాజు, కేశెపు లక్ష్మీనారాయణతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చిన సీఎం

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పోలీసు శాఖను ఆధునీకరించి సమూల మార్పు తీసుకువచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘన్‌పూర్ సీఐ ఎ.రాఘవేందర్ అధ్యక్షతన నిర్వహించిన సురక్షా దినోత్సవ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట ఏర్పాటు అనంతరం పోలీసు వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. తొమ్మిది ఏళ్లక్రితం ఉమ్మడి ఏపీలో పోలీసు వ్యవస్థ ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాన్ని అందరూ గుర్తించాలన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో పోలీసు వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చారని, ఫ్రెండ్లీ పోలీసింగ్, మహిళల భద్రత కోసం షీటీమ్స్, డయల్ 100, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం, వైట్ కాలర్ నేరగాళ్లపై ప్రత్యేక దృష్టి, సైబర్ నేరాల నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు భద్రత, మత ఘర్షణలు లేని సమాజ స్థాపన తదితర బృహత్తర కార్యక్రమాలు చేపట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటగా పోలీసుశాఖలో 20వేల మందికి ఉద్యోగాలు, ఇప్పటివరకు మొత్తంగా 45వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. అనంతరం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన సురక్షా దినోత్సవానికి సంబంధించిన స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె.కృష్ణవేణి, ఏసీపీ రఘుచందర్, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఎస్సై శ్రావన్‌కుమార్, ఏఎస్ఐ రాజమౌళి, సర్పంచ్ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు నర్సింహులు, దయాకర్, ఈఓ సత్యనారాయణ, ఏపీఎం కవితతోపాటు తదితరులు పాల్గొన్నారు.



సురక్షా దినోత్సవ స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య తదితరులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బచ్చన్నపేట: 1989-90 టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు



చిల్పూరు: నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

బచ్చన్నపేట: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మండల కేంద్రంలోని లిమ్రా గార్డెన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1989-90 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని కలిశారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ముందుగా తమకు పాఠాలు చెప్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. గురువులు రాపెల్లి జనార్దన్ శ్రీహరి, సుదర్శన్, మల్లారెడ్డి, బ్రహ్మచారి, అంజనేయులు, జహీరా, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో..

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 1992–93 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఎడవెల్లి మాధవరెడ్డి, రవీందర్, నాగరాజు, రమేష్, సంపత్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ వంశి, ఎంపీటీసీ సుధాకర్, వేణు న్నారు.



జనగామ రూరల్: సమ్మేళనంలో పాల్గొన్న ఎస్‌ఎస్‌యూఐ పూర్వవిద్యార్థులు

ఎస్‌ఎస్‌యూఐ పూర్వ విద్యార్థుల..

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో ఆదివారం ఎస్‌ఎస్‌యూఐ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని గత అనుభవాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా గతంలో ఎస్‌ఎస్‌యూఐలో పనిచేసి వివిధ కారణాలతో మృతిచెందిన మిత్రులను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులను సత్కరించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎస్‌ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు కడారు ప్రవీణ్‌కుమార్, డీసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మానంపల్లి లింగాజీ, బొనాసి క్రాంతికుమార్, పత్తి రాజు, బనుక శివరాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి వ్రతం

రఘునాథపల్లి: మండలంలోని మండలగూడెం ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణాలతో 24 మంది దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ ప్రోగ్రాం అధికారి శ్రీరాంరెడ్డి కృష్ణమూర్తి మాట్లాడుతూ పౌర్ణమిని పురస్కరించుకొని లోక కల్యాణార్థం సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించామన్నారు. సర్పంచ్ ఉత్తెపు ఉమారాణిసత్యనారాయణ, శ్రీ రామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఎం సిద్దేశ్వర్, భజన మండలి సభ్యులు పులి ఆంజనేయులు, బత్తుల మల్లయ్య, యాదగిరి, బి సత్యనారాయణ, బత్తుల మల్లక్క, యాదగిరి, సత్యం, సరోజన, వెంకటేష్, స్రవంతి, భూపాల్, ఐలయ్య, సంజీవులు, శ్రీశైలం, సుతారి పాల్గొన్నారు.



సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్న దంపతులు

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం అర్చకుల వేద మంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. కల్యాణాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు పాడిచేటి వెంకటాచార్యులు, కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేసి కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. భక్తుల సమక్షంలో వైభవంగా కల్యాణ తంతు అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

వ్యక్తులనే కాదు.. వ్యవస్థనూ రక్షించాలి

పాలకుర్తి టౌన్ : కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ వ్యక్తుల స్వీయ రక్షణకే కాకుండా వ్యవస్థనూ రక్షించేందుకు ఉపయోగపడాలని సీనియర్ జర్నలిస్టు, సామాజిక కార్యకర్త డేగల జనార్దన్ అన్నారు. మండలంలోని వావిలాలలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు విద్యార్థులకు కుంగ్‌ఫూ, మార్షల్ ఆర్ట్స్‌లో నిర్వహించిన ఉచిత శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ కూంగ్‌ఫూ, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో పలు విన్యాసాలను ప్రదర్శించారు. కలర్ బెల్ట్‌లు (గ్రేడింగ్) సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎస్సై తాళ్ల శ్రీకాంత్, సర్పంచ్ గంట పద్మభాస్కర్, న్యూ స్టార్ కుంగ్‌ఫూ, మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ గుగ్గిళ్ల దేవేందర్, సలీం పాషా, శీల లింగయ్య, రంజాన్ పాల్గొన్నారు.



మార్షల్ ఆర్ట్స్ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

క్రీడాకారులకు సన్మానం

పాలకుర్తి: జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నూరులో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీరదారుఢ్యానికి, మానసికోల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. సర్పంచ్ పార్వతీ రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు పుస్కూరి కళింగరావు, ఉప సర్పంచ్ ఆకారపు ఉపేందర్, ఎస్‌ఎంసీ చైర్మన్ మహ్మద్ అబ్బాస్, బిఆర్‌ఎస్ నాయకుడు దొంతపల్లి గణపతి, బాలబోయిన నరేష్, సురేష్, జోడు యాకయ్య, సంతోష్ పాల్గొన్నారు.




క్రీడాకారులను సన్మానిస్తున్న జెడ్పీటీసీ

ఆలయ స్థలం కబ్జాపై విచారణ

రఘునాథపల్లి: మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలోని రేణుకాఎల్లమ్మ ఆలయ స్థలం కబ్జాపై పోలీసులు విచారణ చేపట్టారు. తప్పుడు డాక్యుమెంట్లతో స్థలాన్ని కబ్జా చేసే యత్నం ఆపకపోతే ఉద్యమం చేస్తామని అఖిల పక్ష నాయకులు హెచ్చరించిన విషయాన్ని ఆదివారం సాక్షితో పాటు పలు పత్రికలలో ప్రచురితమైంది. పత్రికల్లో వచ్చిన కథనాల క్లిప్పింగ్‌ను స్థానికులు సీపీ ఏవీ రంగనాథ్‌కు పంపించారు. దీంతో సీపీ ఆదేశాల మేరకు జనగామ రూరల్ సీఐ ఆర్.సంతోష్, ఎస్సై రఘుపతి ఆదివారం వివాద స్థలం వద్దకు చేరుకొని స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. నాడు భూస్వామి లింగాల వెంకటరంగారెడ్డికి చెందిన 316 సర్వే నెంబర్‌లో ఉన్న 16 గుంటల భూమిని స్వర్గీయ మాజీ సర్పంచ్ దుకిరె శంకర్‌రావు హయాంలో ప్రజా అవసరాల నిమిత్తం గ్రామానికి విరాళంగా ఇచ్చారని, దాదాపు రూ.2 కోట్ల విలువైన స్థలంపై కొందరు తప్పుడు పాసుబుక్కులను సృష్టించి కబ్జా చేస్తున్నారని వివరించారు. కాగా, ఈ స్థలం కొనుగోలు చేసినట్లు చెబుతున్న వ్యక్తిని సీఐ పిలిపించి అతని వద్ద ఉన్న డాక్యుమెంట్లు సేకరించారు. డాక్యుమెంట్లలో చేసిన సంతకాలు పట్టాదారుడివేనా, సాక్షులవేనా..? లేదా ఆ సంతకాలు ఫోర్జరీ సంతకాలా ..? అనేది ఫోరెన్సిక్ ల్యాబ్ ద్వారా నిగ్గు తేల్చుతామని సీఐ పేర్కొన్నారు. విచారణ పూర్తయ్యే వరకు వివాద స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సీఐ హెచ్చరించారు.

మాకు న్యాయం చేయండి..

దశాబ్దాలుగా ఈ స్థలంలో డబ్బాలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నామని, కొన్నాళ్లుగా బెదిరిస్తున్నారని, తమను రోడ్డున పడేయకుండా న్యాయం చేయాలని చిరు వ్యాపారులు సీఐ, ఎస్సైలను వేడుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొల్లం మణికంఠ, సర్పంచ్ పోకల శివకుమార్, ఉప సర్పంచ్ యాదరాములు, జేరిపోతుల సుధాకర్, బిర్రు మధు ఉన్నారు.



విచారణ చేస్తున్న సీఐ సంతోష్, ఎస్సై రఘుపతి